

సీఎం రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులను పంపిస్తున్న న్యాయవాదులు

అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుచేయాలి

- జిల్లా కోర్టు బార్ అసోసియేషన్
- సీఎంకు పోస్టుకార్డులు పంపించిన న్యాయవాదులు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. బుధవారం జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శేరి ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కార్తీక్ బాశెట్టి ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ కోసం రాష్ట్రంలో తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని కోరారు. న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులను పంపించారు. అదేవిధంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించాలని కోరారు. కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ వీరమళ్ల రాంనర్సింహగౌడ్, విశ్వనాథ్, సత్యనారాయణ రెడ్డి, అనంతసేనారెడ్డి, జ్యోతి దీపికరెడ్డి, అనసూయ, అరుణ్ పాల్గొన్నారు.

మలక్‌పేట యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌గా డా.శ్రీలక్ష్మి



బాధ్యతలు స్వీకరిస్తున్న డా.శ్రీలక్ష్మి

ఓల్డ్‌మలక్‌పేట, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మలక్‌పేట అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ పి.శ్రీలక్ష్మిని నియమిస్తూ హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ఆమె బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సంవత్సర కాలంగా ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ తరుణి కొనసాగారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన నూతన డాక్టర్ల నియామకాల్లో శ్రీలక్ష్మికి మలక్‌పేట అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య చికిత్సలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. మలక్‌పేట యూపీహెచ్‌సీకి ప్రతిరోజు రోగుల తాకిడి అధికంగా ఉంటుంది. రోగులకు అవసరమైన మందులు, సూదులు, వైద్య పరీక్షలు అన్నీ ఆరోగ్యకేంద్రంలో అందుబాటులో ఉన్నాయి. సోమ, గురువారాలు మహిళలకు, గర్భిణులకు ఏఎన్‌సీ, క్యాన్సర్ హెల్త్ క్యాంపు శని, బుధవారం వ్యాక్సిన్, టీకాల ప్రోగ్రాం ఉంటుందని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆమెకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



చైతన్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, అందెల శ్రీరాములుయాదవ్

మృతుడి కుటుంబ సభ్యులకు ఎంపీ, ఎమ్మెల్యే పరామర్శ



చైతన్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి

సరూర్‌నగర్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): లండన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాదర్‌గుల్‌కు చెందిన తర్రె చైతన్యయాదవ్ కుటుంబ సభ్యులను బుధవారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి పరామర్శించారు. మృతుడి తల్లిదండ్రులు ఐలయ్యయాదవ్, మంగమ్మలను ఓదార్చారు. చైతన్య మృతదేహం తొందరగా రప్పించడానికి చర్యలు తీసుకుంటామని, సంబంధిత అధికారులతో మాట్లాడుతామని వారు పేర్కొన్నారు.

బాలాపూర్ లడ్డూ సొంతం కావాలంటే అదృష్టం ఉండాలి



బాలాపూర్ వినాయకుడిని దర్శించుకున్న కొలన్ శంకర్‌రెడ్డి కుటుంబ సభ్యులు

సరూర్‌నగర్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): మహిమాన్వితమైన ప్రసాదంగా ప్రసిద్ధి పొందిన బాలాపూర్ లడ్డూను సొంతం చేసుకోవాలంటే డబ్బు ఒక్కటే సరిపోదని, దానికి అదృష్టం కూడా కలిసి రావాలని 2024 లడ్డూ విజేత, బీజేపీ రాష్ట్ర నాయకుడు కొలన్ శంకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి బాలాపూర్ గణపయ్యను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి ఆయనకు లడ్డూ ప్రసాదం అందజేశారు. అనంతరం శంకర్‌రెడ్డి మాట్లాడుతూ తాను గతేడాది వేలంలో రూ.30.01 లక్షలకు దక్కించుకున్న లడ్డూను మోదీకి సైతం అందజేశానని అన్నారు. మోదీ కోసమే లడ్డూను తీసుకున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది సైతం తాను వేలంలో పాల్గొంటానని ఆయన చెప్పారు.



బాలాపూర్ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్స్ డైరెక్టర్ డా.నర్సింహులు, రాజేంద్రనగర్ ఎస్ఈ మోహన్, డీఈ గోపాలకృష్ణ. - హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి



బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సీబీఐ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూవేలం పాటలో రూ.2.60 లక్షలకు దక్కించుకున్న కాలనీ అధ్యక్షుడు ముప్ప సతీష్‌చౌదరి సుధారాణి దంపతులు.

- వనస్థలిపురం, ఆంధ్రజ్యోతి



హయత్‌నగర్‌లోని అయ్యప్ప యువజన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేశుడి తోలుబొమ్మలాట - హయత్‌నగర్



మన్సూరాబాద్‌లో గణనాథుడిని దర్శించుకున్న ఎంపీ ఈటల రాజేందర్, జక్కిడి రఘువీర్‌రెడ్డిలను సన్మానిస్తున్న శ్రీఛత్రపతి శివాజీ క్రాంతి సంఘ్ సభ్యులు



ఆర్‌కేపురంలో గణపతి పూజల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, గణేష్‌నేతలు



మన్సూరాబాద్ ప్రెస్‌కాలనీలో గణనాథుని పూజల్లో అసోసియేషన్ అధ్యక్షుడు యాదగిరియాదవ్, సీనియర్ జర్నలిస్టులు జాల రాధాకృష్ణ, రాధామనోహర్, తానాజీ



కృష్ణానగర్‌లో ప్రత్యేక పూజల్లో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సామ సుందర్‌రెడ్డి దంపతులు

భక్తిశ్రద్ధలతో గణేశుడికి పూజలు

హయత్‌నగర్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): గణపతి నవరాత్రి ఉత్సవాలను దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, మలక్‌పేట, సరూర్‌నగర్, సంతోష్‌నగర్, సైదాబాద్, కర్మన్‌ఘాట్, కొత్తపేట, వనస్థలిపురం, మన్సూరాబాద్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, మూసారాంబాగ్, అక్బర్‌బాగ్ తదితర ప్రాంతాల్లో నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందంగా ముస్తాబు చేసిన మండపాలలో భక్తిశ్రద్ధలతో పూజలు జరుగుతున్నాయి. బుధవారం ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు సబితారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి, సుజాతానాయక్, లచ్చిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, పవన్‌కుమార్, చింతల అరుణాసురేందర్‌యాదవ్, రాధాధీరజ్‌రెడ్డి, ఆకుల శ్రీవాణిఅంజన్, బద్దం ప్రేమమహేశ్వర్‌రెడ్డి, రంగా నర్సింహగుప్తా, బొక్క భాగ్యలక్ష్మి, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మాజీ కార్పొరేటర్లు సామ స్వప్నాసుందర్‌రెడ్డి, కొప్పుల విఠల్‌రెడ్డి, టీపీసీసీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్‌లు వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన వినాయకులను దర్శించుకున్నారు. రామకృష్ణాపురం డివిజన్‌లోని టెలిఫోన్‌కాలనీ, రామకృష్ణాపురం, అలకాపురికాలనీల్లో ప్రతిష్ఠించిన గణేశ్ మండపాలను టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు పున్న గణేశ్ నేత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్‌రావు, ప్రసన్నాంజనేయస్వామి ఆలయ చైర్మన్ తలాటి రమేష్‌నేత, ఖిలా మైసమ్మ ఆలయ చైర్మన్ సురేష్‌లు సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గట్ల రవీంద్ర, మహేందర్, సైదులు, లింగస్వామిగౌడ్, ధన్‌రాజ్, ఎల్లయ్య, కిట్టు, నర్సింహచారి, శ్రీశైలం, శ్రీకాంత్, విప్లవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డీఎస్‌నగర్‌లో మహా గణపతిని దర్శించుకున్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి



సలీంనగర్‌లోని షిరిడీసాయి సంస్థాన్‌లో పూజల్లో నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, కార్పొరేటర్ భాగ్యలక్ష్మీరెడ్డి, సంస్థాన్ చైర్మన్ రమేష్‌రెడ్డి



దిల్‌సుఖ్‌నగర్‌లో శ్రీమాన్ గ్రూప్ గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్, నిర్వాహకుడు సుమన్ తదితరులు



గడ్డిఅన్నారంలో పూజలు నిర్వహిస్తున్న మలక్‌పేట ఏసీపీ సుబ్బిరామిరెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్‌రెడ్డి



మన్సూరాబాద్‌లోని ఓ మండపం వద్ద భక్తులకు అన్నదానం చేస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి



హస్తినాపురం డివిజన్ శ్రీరమణకాలనీలో ఉత్సవాల్లో కార్పొరేటర్ సుజాతానాయక్, చంద్రశేఖర్‌రెడ్డి



హయత్‌నగర్ వినాయకనగర్‌కాలనీ కమ్యూనిటీ హాల్‌లో వినాయకుడిని దర్శించుకున్న కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి



తుర్కయంజాల్ జనచైతన్యనగర్‌కాలనీ అయ్యప్పస్వామి ఆలయంలో వినాయకుడిని దర్శించుకున్న డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రమేష్, శ్రావన్‌గౌడ్



పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ లక్ష్మారెడ్డిపాలెంలోని మైత్రికుటీర్‌లో పూజల్లో పాల్గొన్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సిద్దంకి కృష్ణారెడ్డి తదితరులు



చంపాపేటలో వినాయక పూజలు చేస్తున్న టీపీసీసీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్

భూగర్భ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి

- బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి



సాహెబ్‌నగర్ రిజర్వాయర్‌లో ఆందోళన చేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సామ రంగారెడ్డి, బీజేపీ నాయకులు

వనస్థలిపురం, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని పలు కాలనీవాసులు ఎదుర్కొంటున్న భూగర్భ డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం బీఎన్‌రెడ్డినగర్‌లోని సాహెబ్‌నగర్ రిజర్వాయర్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి బీజేపీ అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి హాజరై మాట్లాడారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాగర్‌కాంప్లెక్స్ నుంచి హరిహరపురం కాలనీ వరకు ఉన్న అటవీ ప్రాంతం నుంచి భూగర్భ డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీ సమస్యలతో శివారు కాలనీవాసులతో పాటు ఇతర కాలనీవాసులు కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిగణలోకి తీసుకుని యుద్ధప్రాతిపదికన భూగర్భ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ప్రభాకర్‌రెడ్డి

ఎల్బీనగర్ : యోగా అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ప్రభాకర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ ఎన్నికలకు హైకోర్టు న్యాయవాది ఎం. రమేష్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా పరిశీలకులుగా తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ముఖ్య కార్యదర్శి పి. మల్లారెడ్డి, రాష్ట్ర యోగా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జాల మనోహర్‌కుమార్, ఆర్. బాలరాజు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ తరఫున యాదయ్య, జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి ఎం. రవికుమార్‌లు హాజరయ్యారు. సంఘం ఉపాధ్యక్షులుగా ఏ. నర్సింహగౌడ్, వి. కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా ఏ. మంజుల, కోశాధికారిగా రాజు, సంయుక్త కార్యదర్శులుగా సీహెచ్ జయశంకర్, డి. వినోద్, కే. రాజశేఖర్, ఎం. భార్గవి, కార్యవర్గసభ్యులుగా ఎస్. రాణి, రాధిక, జి. అభిషేక్, జే. లహరిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రమేష్ ప్రకటించారు.

లంబాడీ, బంజారా, సుగాలీలను గిరిజనులు కాదన్న వారికి రాజకీయ సన్యాసమే

మన్సూరాబాద్ : బంజారా, లంబాడీ, సుగాలీలను గిరిజనులు కాదన్న వారికి రాజకీయ సన్యాసం తప్పదని నంగారా బేరి లంబాడీ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు ముడావత్ శ్రీనివాస్‌నాయక్ హెచ్చరించారు. ఈ మూడు గిరిజన తెగలను బీసీ జాబితాలో చేర్చాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావులు కోరడాన్ని ఖండిస్తూ వారిపై ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు మహనీయుల విగ్రహాల వద్ద నిరసన వ్యక్తం చేసి వారి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసనలో గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు రఘునాయక్, సుధీర్ భరత్, పున్నిబాయి పాల్గొన్నారు.

మజీద్‌పూర్‌లో దొంగ ఓట్లు తొలగించండి

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 3(ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మజీద్‌పూర్ గ్రామంలో ఎలాంటి ఆధారం లేకుండా నమోదు చేసిన దొంగ ఓట్లను వెంటనే తొలగించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పలువురు గ్రామస్థులు తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో అభ్యంతరాలు తెలిపిన ఓట్లను తొలగించలేదని తహసీల్దార్‌కు తెలిపారు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఎలాంటి ఆధారం లేని కొత్త వారికి ఓటు హక్కును నమోదు చేయిస్తున్నారని చెప్పారు. నీలకంఠ విద్యాపీట్ విద్యాలయం అడ్రస్‌తో 100 ఓట్లను నమోదు చేయించారని తెలిపారు. దొంగ ఓట్లను వెంటనే తొలగించాలని లేదంటే స్థానిక ఎన్నికలపై వాటి ప్రభావం పడే అవకాశం ఉన్నదని సూచించారు. కార్యక్రమంలో మేడిపల్లి వెంకటేష్‌గౌడ్, నర్సింహగౌడ్, చెరువు శ్రీధర్, కసరమోని వెంకటేష్, గడ్డం వెంకటేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

తాగునీటి పైప్‌లైన్లు ఏర్పాటు చేయండి

- జలమండలి ఎండీకి కార్పొరేటర్ విజ్ఞప్తి

మన్సూరాబాద్ : డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉందని, వెంటనే ఆయా ప్రాంతాల్లో నూతన పైప్‌లైన్లు వేయాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఖైరతాబాద్‌లోని జలమండలి కార్యాలయంలో ఎండీ కె.అశోక్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వాతి, అంజలి రెసిడెన్సీల వద్ద ట్రంక్‌లైన్ పనులకు బిల్లులు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా మధ్యంతరంగా పనులు నిలిచిపోయాయన్నారు. ఈ పనులు జరిగితే సుమారు 20 కాలనీలకు మేలు చేకూరుతుందని, వెంటనే ఈ పనులను ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో స్వాతి రెసిడెన్సీ అసోసియేషన్ అధ్యక్షుడు సీమ సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రేబిస్ నివారణకు ప్రతి ఒక్కరి సహాయం అవసరం

- మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి



తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడలో నిర్వహించిన రేబిస్ ఫ్రీ తెలంగాణ శిబిరంలో పాల్గొన్న కమిషనర్ కె. అమరేందర్‌రెడ్డి

హయత్‌నగర్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): వంద రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని మన్నెగూడలో బ్లూక్రాస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో రేబిస్ ఫ్రీ తెలంగాణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ కె. అమరేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేబిస్ వ్యాధి నుంచి పూర్తిగా రక్షించబడడానికి ప్రతి ఒక్కరి సహాయం అవసరం అన్నారు. రేబిస్ వ్యాధి ప్రాణాంతకంగా మారిందన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. కుక్క కాటుకు గురి కాగానే వెంటనే చికిత్స చేయించుకోవాలని కోరారు. ఈసందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీలో 320 పెంపుడు కుక్కలను 23 వీధి కుక్కలకు వాక్సిన్ వేయించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వనిత, వెటర్నరి డాక్టర్ కుమారి పాల్గొన్నారు.

వాట్సాప్ చాటింగ్ బయటపెడతానని బ్లాక్‌మెయిల్

- యువకుడి వేధింపులు భరించలేక బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య
- నిందితుడికి రిమాండ్



బానోతు నందు(ఫైల్)

వనస్థలిపురం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వనస్థలిపురంలో దారుణం జరిగింది. వాట్సాప్ చాటింగ్ బయటపెడతానని యువకుడు బ్లాక్‌మెయిల్ చేయడంతో బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతలకుంట ఈశ్వరమ్మ కాంప్లెక్స్‌లో బానోతు మున్నయ్య భార్య, కుమార్తెతో కలిసి నివసిస్తున్నాడు. అతడి కుమార్తె నందు(21) ఓ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. సూర్యాపేట జిల్లా, చివ్వెంల మండలం, మూన్యా నాయక్ తండాకు చెందిన ధరావత్ వినీత్‌తో నందుకు కొంతకాలంగా పరిచయం ఉంది. ఆ పరిచయాన్ని అడ్డంపెట్టుకొని వినీత్ తరచూ ఆమెతో వాట్సాప్ చాటింగ్ చేస్తుండేవాడు. జల్సాలకు అలవాటుపడిన వినీత్.. కొద్దిరోజుల తర్వాత నందుకు ఫోన్ చేసి డబ్బులు అడిగాడు. తన వద్ద లేవని చెప్పినా ఏదో విధంగా ఆన్‌లైన్ చేయించుకునేవాడు. దీన్ని అలుసుగా తీసుకున్న అతడు ఆమెను తరచూ డబ్బులు అడగడం ప్రారంభించాడు. లేవని ఆమె చెబితే వేధించేవాడు. డబ్బులు ఇవ్వకపోతే తనతో చేసిన వాట్సాప్ చాటింగ్ సోషల్ మీడియాలో పెడతానని, నీ కుటుంబ సభ్యులు పరువు తీస్తానని బ్లాక్‌మెయిల్ చేసేవాడు. రోజు రోజుకూ అతడి వేధింపులు, బ్లాక్‌మెయిల్ ఎక్కువ కావడంతో నందు భరించలేక మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పైకప్పు ఇనుపరాడ్డుకు చీరతో ఉరేసుకుంది. సాంకేతిక ఆధారాలు సేకరించిన పోలీసులు నిందితుడు వినీత్‌ను బుధవారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

బైక్ అదుపుతప్పి కిందపడి వ్యక్తి మృతి



అంజిరెడ్డి(ఫైల్)

వనస్థలిపురం : బైక్ అదుపుతప్పి కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం హైకోర్టుకాలనీకి చెందిన దుర్గంపూడి అంజిరెడ్డి(43) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తు జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి ఉద్యోగం ముగించుకుని తన బైక్‌పై (ఏపీ40సీకే7489) వనస్థలిపురం పనామా సమీపంలోని మాక్సివిజన్ ఆస్పత్రి వద్దకు రాగానే ఒక్కసారిగా బైక్ అదుపుతప్పి కిందపడిపోయాడు. దీంతో స్థానికులు గమనించి వనస్థలిపురం ఏరియా ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుడి కుటుంబ సభ్యులు బుధవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హెల్మెట్, సీటుబెల్టు వినియోగించాలి

కొత్తపేట : వాహనదారులు హెల్మెట్, సీటుబెల్టు ఉపయోగాన్ని గుర్తుంచుకోవాలని రాచకొండ ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్ (టీటీఐ) ఇన్‌స్పెక్టర్ రాచపుడి తెలిపారు. బుధవారం రామాంతపూర్ జెడ్పీహెచ్ఎస్ నుండి 41మంది విద్యార్థులు రాచకొండ పిల్లల ట్రాఫిక్ శిక్షణ పార్కును సందర్శించారు. అధికారులు వారికి వీడియోలు ప్రదర్శిస్తు నిబంధనలను పరిచయం చేశారు. సిబ్బంది రమేష్, సేఫ్టీ ట్రెయినర్ ప్రవీణ్ వీడియోలను, రైమ్స్‌నూ ప్రదర్శించారు.

నిమజ్జనానికి కండీషన్‌లో ఉన్న వాహనాలను ఏర్పాటు చేసుకోవాలి

- 10 అడుగుల వెడల్పు, 12 అడుగుల ఎత్తైన విగ్రహాలకు మలక్‌పేట ఆర్‌యూబీ నుంచి ప్రవేశం లేదు
- మూసారాంబాగ్ బ్రిడ్జి మీదుగా ట్యాంక్‌బండ్ వైపునకు తరలించుకోవాలి : ఏసీపీ సుబ్బిరామిరెడ్డి

చాదర్‌ఘాట్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో చివరి ఘట్టమైన నిమజ్జన సందర్భంగా గణేశ్ విగ్రహాలను తరలించేందుకు కండీషన్‌లో ఉన్న వాహనాలను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని మలక్‌పేట ఏసీపీ సుబ్బిరామిరెడ్డి తెలిపారు. లైసెన్సు ఉన్న డ్రైవర్లను మాత్రమే ఎంపిక చేసుకోవాలని బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వివరించారు. మలక్‌పేట ఆర్‌యూబీ ఉన్నందున 10 అడుగుల వెడల్పు, 12అడుగుల ఎత్తైన విగ్రహాలను ట్యాంక్‌బండ్ వైపుకు తీసుకెళ్లేందుకు ప్రవేశం లేదన్నారు ఇలాంటి ఎత్తైన గణేశ్ విగ్రహాలను మూసారాంబాగ్ చౌరస్తా నుంచి మూసారాంబాగ్ బ్రిడ్జి వైపు నుంచి తరలించుకోవాలని ఏసీపీ సూచించారు. భారీ వాహనాలైన టస్కర్ చుట్టూ పిల్లలు పోకుండా ఉండడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఉత్సవ సమితి నిర్వాహకులకు, లారీ డ్రైవర్లకు సూచించారు. గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో అందుకు సరిపడా వాహనాలను ఎంపిక చేసుకోవాలన్నారు. భారీ విగ్రహాలకు చిన్న వాహనాలను ఏర్పాటు చేసుకుని ఇబ్బందిపడరాదన్నారు. నిమజ్జనానికి వెళ్తున్న వాహనాలకు సమీపంలో ప్రసాదాల పంపిణీ, వాటర్ ప్యాకెట్ల పంపిణీ చేయరాదన్నారు. వీటి కోసం వచ్చే భక్తులకు వెనుక నుంచి వచ్చే వాహనాలతో ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు. వీటి ద్వారా ఎలాంటి ఘటనలు జరిగినా ఆయా వాహనాల ఉత్సవ సమితి నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీపీ సుబ్బిరామిరెడ్డి తెలిపారు. ప్రతి గణేశ్ నిమజ్జన వాహనానికి పోలీసు ఎస్కార్ట్ ఏర్పాటు చేశామన్నారు. గణేశ్ నిమజ్జన ఊరేగింపులను తిలకించేందుకు వచ్చే భక్తులు తమ వాహనాలను రోడ్డుపై ఇతర వాహనాలకు అంతరాయం కలిగించరాదన్నారు. ఇలాంటి ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు అవసరమైన బ్యారికేడ్లను ఏర్పాటు చేయడం, వాహనాల మళ్లింపు వంటి చర్యలు చేపడుతున్నామన్నారు.

465 విగ్రహాలు, 6వందల మంది పోలీసులతో బందోబస్తు

మలక్‌పేట డివిజన్ పరిధిలోని మలక్‌పేట, చాదర్‌ఘాట్, డబీర్‌పుర పోలీస్‌స్టేషన్ల పరిధుల్లో గణేశ్ నిమజ్జనానికి 465 విగ్రహాలు ఉన్నందున ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా ఉండేందుకు 6వందల మంది పోలీసులతో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఏసీపీ సుబ్బిరామిరెడ్డి తెలిపారు. నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్యకుమార్‌ల పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. సున్నితమైన, అతి సున్నితమైన ప్రాంతాల్లో 10 పోలీసు పికెట్లను ఏర్పాటు చేశాం. నిమజ్జనంలో వాహనాలు నిలవకుండా ఉండేందుకు 10 పుషింగ్ పార్టీలను ప్రత్యేకంగా రంగంలోకి దింపినట్లు తెలిపారు.